# SOCIAL STUDIES MODEL RESPONSE

## FOR FORMATIVE ASSESSMENTS

BEST SOCIAL TEACHER

## సాంఘిక శాస్త్రం సమున్నతం


**Prepared by**

**KSV KRISHNA REDDY, GHM,**

**ZPHS, ETHAKOTA,**

**RAVULAPALEM MANDAL**

**EAST GODAVARI**

**9492146689**




www.bestsocialteacher.com

# SOCIAL STUDIES

BEST SOCIAL TEACHER

**CCE MODEL**

కృష్ణ గీతిక పబ్లికేషన్స్

# FORMATIVE ASSESSMENT RECORD

NAME : K S V KRISHNA REDDY

CLASS : X

ROLL NO: 37


SECTION : B

MEDIUM: ENGLISH MEDIUM


SCHOOL NAME: ZP HIGH SCHOOL, ETHAKOTA

SUBJECT TEACHER NAME: KSV KRISHNA REDDY

www.bestsocialteacher.com








# గురజాడ దేశభక్తి స్ఫూర్తి

దేశమును ప్రేమించుమన్నా - మంచి యన్నది పెంచుమన్నా
వొట్టి మాటలు కట్టిపెట్టోయ్ - గట్టి మేల్ తలపెట్టవోయ్
పాడి పంటలు పొంగిపొరలే - దారిలో నువు పాటు పడవోయ్
తిండి కలిగితే కండ కలదోయ్ - కండ కలవాడేను మనిషోయ్
ఈసురోమని మనుషులుంటే - దేశమే గతి బాగుపడునోయ్
జల్దుకొని కళలెల్ల నేర్చుకు - దేశి సరకులు నింపవోయ్
అన్ని దేశాల్ క్రమ్మవలె నోయ్ - దేశి సరుకుల నమ్మవలెనోయి;
డబ్బు తేలేనట్టి నరులకు - కీర్తి సంపద లబ్బవోయి
వెనక చూసిన కార్యమేమోయి - మంచి గతమున కొంచెమేనోయి
మందగించక ముందు అడుగేయి - వెనుకపడితే వెనకే నోయి
పూను స్పర్ధను విద్యలందే - వైరములు వాణిజ్యమందే;
వ్యర్థ కలహం పెంచబోకోయ్ - కత్తి వైరం కాల్చవోయ్
దేశాభిమానం నాకు కద్దని - వొట్టి గొప్పలు చెప్పుకోకోయ్
పూని ఏదైనాను ఒక మేల్ - కూర్చి జనులకు చూపవోయ్
ఓర్వలేమి పిశాచి దేశం - మూలుగులు పీల్చే సెనోయ్;
ఒరుల మేలుకు సంతసిస్తూ - ఐకమత్యం నేర్చవోయ్
పరుల కలిమికి పొర్లి యేడ్చే - పాపి కెక్కడ సుఖం కద్దోయ్;
ఒకరి మేల్ తన మేలనెంచే - నేర్పరికి మేల్ కొల్లలోయ్
సొంత లాభం కొంత మానుకు - పొరుగు వానికి తోడుపడవోయ్
దేశమంటే మట్టి కాదోయ్ - దేశమంటే మనుషులోయ్
చెట్టపట్టాల్ పట్టుకొని - దేశస్థులంతా నడువవలెనోయ్
అన్నదమ్ముల వలెను జాతులు - మతములన్నియు మెలగవలెనోయ్
మతం వేరైతేను యేమోయ్ - మనసు లొకటై మనుషులుంటే;
జాతమన్నది లేచి పెరిగి - లోకమున రాణించునోయ్
దేశమనియెడి దొడ్డ వృక్షం - ప్రేమలను పూలెత్తవలెనోయ్;
నరుల చమటను తడిసి మూలం - ధనం పంటలు పండవలెనోయ్
ఆకులందున అణగిమణగీ - కవిత కోవిల పలకవలెనోయ్;
పలుకులను విని దేశమందభి - మానములు మొలకెత్తవలెనోయ్.

'మంచి చెడులను ఎంచి చూడగ మనుషులందలి రెండే కులములు'
'మతములన్నియు మాసిపోవును జ్ఞానమొక్కటే నిలిచి వెలుగును'





# ఫార్మేటివ్ అసెస్మెంట్ - వివరణ

## స్లిప్ టెస్ట్ Slip Test - ౨౦మార్కులు

www.bestsocialteacher.com

ఫార్మేటివ్ మూల్యాంకనంలో భాగంగా నిర్వహించే స్లిప్ టెస్టునకు ఉపాధ్యాయుడే ప్రశ్నాపత్రాన్ని పూర్తి అయిన పాఠ్యాంశాలనుండి ఇరవై మార్కులకు రూపొందించుకుని నిర్వహించుకోవాలి. దీనికి ప్రత్యేకమైన టైంటేబుల్ ఏదీ అవసరంలేదు. రోజువారీ తరగతి గదిలోనైనా నిర్వహించుకోవచ్చు. సాంఘిక శాస్త్రంలో ఉన్న ఆరు విద్యాప్రమాణాలలో ఏ నాలుగింటినైనా పరీక్షించే విధంగా ప్రశ్నా పత్రం రూపొందించుకోవాలి. అన్ని విద్యా ప్రమాణాలనూ ఒకే స్లిప్ టెస్టుతో పరీక్షించవలసిన అవసరంలేదు. కానీ మొత్తం నాలుగు ఫార్మేటివ్ అసెస్మెంట్ లలో కలిపి అన్నిసామర్థ్యాలూ పరీక్షించబడేలా ప్రశ్నా పత్రాలు రూపొందించుకోవాలి. ప్రశ్నాపత్రం ప్రింటెడ్ ఫార్మాట్లో ఇవ్వరాదు. బోర్డుపై వ్రాయవచ్చు.

## ప్రతిస్పందనలు Responses - ౧౦మార్కులు

ప్రతిస్పందనలకు సాంఘిక శాస్త్ర అధ్యయనంలో అత్యధిక ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా పాఠ్య పుస్తకంలో పేర్కొన్న, సమాజంలో వేళ్ళునుకుని ఉన్న వివిధ సమస్యలపై ప్రతిస్పందించేలా చేయడం, వాటికి విద్యార్థుల దృక్కోణంలో పరిష్కారాలను చూపడం, తరువాతి తరాల వారికి సమాజంపట్ల భాద్యతను మరింతగా పెంపొందింపచేయడం దీని లక్ష్యాలు. దీనిలో భాగంగా సామాజిక ఇతివృత్తాలను, సమస్యలను వార్తా పత్రికల నుండి సేకరించే విధంగా విద్యార్థులను ప్రొత్సహించాలి. వారు ఎన్నుకున్న వార్తలను, వార్తా పత్రికల క్లిప్పింగులనూ తరగతి గదిలో ప్రదర్శించి చర్చించాలి. తర్వాత వారి ప్రతిస్పందనను, పరిష్కారాలను వ్రాసే విధంగా ప్రోత్సహించాలి. లేదా ఉపాధ్యాయుడే ముఖ్యమైన వార్తా పత్రికల క్లిప్పింగ్ లను సేకరించి విద్యార్థులను వ్రాసే విధంగా ప్రోత్సహించాలి. అందరు విద్యార్థులూ వేరే వేరే క్లిప్పింగులను ఎన్నుకొని వారి అభిప్రాయాలను వ్రాయాలి. ఉదా: బాలికా విద్య, లింగ వివక్షత, పర్యావరణ కాలుష్యం, భూగోళం వేడెక్కడం, భూగర్భ జలాలు అడుగంటడం, నిరుద్యోగిత-స్వయం ఉపాధి, వివిధ ప్రభుత్వ పథకాలు, బాలికలపై అత్యాచారాలు-రక్షణ చట్టాలు, దిశ యాప్, జనాభా నియంత్రణ, అక్షరాస్యత, మానవాభివృద్ధి, యాంత్రీకరణ, నిరాయుధీకరణ, అంతర్జాతీయ శాంతి వంటివి, ఇతర సామాజిక సమస్యలపై విద్యార్థుల స్పందనలు వ్రాయించాలి. ప్రతీ ఫార్మేటివ్ కు ఒకటి చొప్పున నాలుగు ప్రతిస్పందనలు వ్రాయించాలి.

## ప్రాజెక్టు పనులు Project work — 10 మార్కులు

ప్రాజెక్టు పనులు నాలుగు ఫార్మేటివ్ లకు ఒక్కొక్కటి చొప్పున నాలుగు నిర్వహించాలి. అన్ని ప్రాజెక్టులు ఒకే విధంగా కాక ఒక్కొక్కటి ఒక్కో విధంగా నిర్వహించాలి. పాఠ్య పుస్తకంలో సూచించిన ప్రాజెక్టులు చేయవచ్చు లేదా SCERT వారు తరగతుల వారీగా సూచించిన ప్రాజెక్టులు చేయించవచ్చు. ఉపాధ్యాయుని అభీష్టం మేరకు విద్యార్థికి అవసరమైన అంశాలలో ప్రాజెక్టు చేయించవచ్చు. ప్రాజెక్టును గ్రూపుగా కానీ, వ్యక్తిగతంగా కానీ ఇవ్వచచ్చు. సాధారణంగా ఒకటి విషయ సేకరణకు సంబంధించినది, ఒకటి సమాచార విశ్లేషణకు సంబంధించినది, ఒకటి విద్యార్థి కృత్యంగాను, మరొకటి గ్రూపు కృత్యంగానూ ఇస్తే మంచిది. ప్రతీ తరగతి పాఠ్యపుస్తకంలోనూ విద్యార్థి చేయదగిన ప్రాజెక్టులను సూచించడం జరిగినది.

## వ్రాత పనులు written works — 10 మార్కులు

తరగతి గదిలో విద్యార్థులు వ్రాసే నోట్సులు, అసైన్మెంట్లు, బిట్ బ్యాంకులు, విద్యార్థులు సృజనాత్మకంగా వివిధ అంశాలకు సంబంధించి సేకరించి అతికించే స్క్రాప్ బుక్, ఆల్బమ్ , మ్యాప్లు గీయడం, రంగులు వేయడం, స్లోగన్స్ తయారీ, రిపోర్టుల తయారీ వంటి వ్రాత అంశాలను పరిశీలించి ఈ మార్కులు వేయాలి.

# RESPONSES ప్రతిస్పందనలు

Name of the Student/విద్యార్థి పేరు :
Class/తరగతి :
Roll No./రోల్ నెంబరు :
Date/తేది :
Marks obtained/మార్కుల వివరాలు :

| GRADING | | | |
|---|---|---|---|
| A1 | 10 | C1 | 6 |
| A2 | 9 | C2 | 5 |
| B1 | 8 | D1 | 4 |
| B2 | 7 | D2 | 0-3 |

| | Title of the news Item వార్తా శీర్షిక | Particulars of the News వార్తా వివరాలు | News Analysis వార్తా విశ్లేషణ | Total Marks మొత్తం మార్కులు | Grade గ్రేడు |
|---|---|---|---|---|---|
| Marks Allotted కేటాయించబడిన మార్కులు | 03 | 04 | 03 | 10 | |
| Marks obtained విద్యార్థి పొందిన మార్కులు | | | | | |

## Title of the News Item/వార్తా శీర్షిక పేరు

# కరెంట్ కష్టాలు

## Particulars of the News Item/వార్తా వివరాలు

**Name of the News Paper/వారా పత్రిక పేరు:**

www.visalaandhra.com
స్థాపితం : 1952
విశాలాంధ్ర
VISALAANDHRA Regd No.VJ/042/2021-23
అక్షరాక్షరం అభ్యుదయం

**Date/తేదీ:**

ఆదివారం

10-10-2021

విశాఖపట్నం ప్రచురణ

సంపుటి : 09 ,సంచిక : 260

పేజీలు : 8, వెల: రూ.6.00

www.bestsocialteacher.com

# Particulars of the News Item/వార్తా వివరాలు

*(Paste the news paper clipping here, వార్తా పత్రిక క్లిప్పింగ్ లేదా క్లిప్పింగ్ జిరాక్సు ఇక్కడ అంటించాలి)*

# కరెంట్ కష్టాలు

- ముంచుకొస్తున్న విద్యుత్ సంక్షోభం
- నిండుకున్న బొగ్గు నిల్వలు
- గణనీయంగా పెరుగుతున్న వినియోగం
- అప్రమత్తమైన అధికార యంత్రాంగం
- ప్రధాని మోదీకి సీఎం జగన్ లేఖ
- దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి

**విశాలాంధ్ర బ్యూరో- అమరావతి :**

గతంలో ఎన్నడూ లేనివిధంగా దేశవ్యాప్తంగా నెలకొన్న బొగ్గు కొరతతో రాష్ట్రాన్ని విద్యుత్ సంక్షోభం చుట్టుముడుతోంది. ఇప్పటికే కొన్ని ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోగా, ప్రస్తుతం ఉన్న బొగ్గు నిల్వలు మరో నాలుగు రోజుల్లో పూర్తిగా నిండుకోనున్నాయి. మరోపక్క విద్యుత్ వినియోగం రోజురోజుకు భారీగా పెరుగుతోంది. ఇప్పటికే దాదాపు 20 శాతం అదనంగా విద్యుత్ వినియోగం పెరగ్గా, రాష్ట్ర ప్రభుత్వానికి కొనుగోలు భారం తీవ్రమవుతోంది. ఈ సమస్యను ఎలా ఎదుర్కోవాలనే దానిపై రాష్ట్ర అధికార యంత్రాంగం మల్లగుల్లాలు పడుతోంది. పొంచిఉన్న విద్యుత్ సమస్యను ఆ శాఖాధికారులు ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన జగన్ సమస్య తీవ్రతను వివరిస్తూ ప్రధాని



మోదీకి లేఖ రాశారు. బొగ్గు కొరత సమస్యను తీర్చడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొనడంతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయమార్గాల కోసం అన్వేషిస్తున్నారు. ఎట్టిపరిస్థితుల్లో విద్యుత్‌కోత విధించకుండా అదనపు ధరకైనా విద్యుత్ కొనుగోలు చేసి సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ప్రయత్నాలు చేస్తోంది. పారిశ్రామిక, గృహ అవసరాల కోసం దేశంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో సింహభాగం థర్మల్ కేంద్రాల నుంచే వస్తోంది. ఎన్టీపీసీ, టాటా పవర్, టొరెంట్ పవర్ ఇలా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని చిన్నా పెద్దా అన్నీ కలిపి 135 థర్మల్ విద్యుత్ ప్లాంట్లు ఉండగా అవన్నీ ఇప్పుడు బొగ్గు కొరతను ఎదుర్కొంటున్నాయి. దేశవ్యాప్తంగా విద్యుదుత్పత్తి చేసే కేంద్రాల్లో బొగ్గు ఆధారిత ప్లాంట్ల వాటా 70 శాతంగా ఉంది. వీటిలో ఇప్పటికే 16 ప్లాంట్లలో బొగ్గు నిల్వలు అయిపోయి మూతపడ్డాయి. అంటే దాదాపు 16,880 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. 30 ప్లాంట్లలో నిల్వలు కేవలం 24 గంటల వ్యవధిలో కరిగిపోనున్నాయి. దీంతో 37,345 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుంది. మరో 65 ప్లాంట్లకు సకాలంలో బొగ్గు సరఫరా జరగకపోతే వారం రోజుల్లో మూసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నాయని, ఇవన్నీ మూతపడితే దేశవ్యాప్తంగా 1,36,159 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

రాష్ట్రంలో పరిస్థితి చూస్తే ఒకసారి థర్మల్ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి మొదలుపెడితే కనీసం వారం రోజులైనా ఆపకుండా నడపాల్సి ఉంటుంది. అటువంటిది ఏపీలోని థర్మల్ కేంద్రాల్లో అందుకు తగినట్టు నిల్వల్లేవని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ బోర్డు వెల్లడించింది. రాష్ట్రంలో ప్రధాన థర్మల్ కేంద్రాలైన డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్‌టీటీపీఎస్), రాయలసీమ

- మిగతా 2 లో

## కరెంట్ కష్టాలు (మొదటిపేజీ తరువాయి)

థర్మల్ పవర్ ప్లాంట్ (ఆర్‌టీపీపీ), శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ (ఎస్‌డీఎస్‌టీపీఎస్-కృష్ణపట్నం) మొత్తం 5,010 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. వీటిలో విజయవాడ ఎన్‌టీటీపీఎస్‌కు రోజుకి 24,600 టన్నుల బొగ్గు కావాలి. ప్రస్తుతం ఇక్కడ 13,600 టన్నులే నిల్వ ఉంది. ఆర్‌టీపీపీకి 4 రోజులకు సరిపడా బొగ్గు మాత్రమే ఉంది. దామోదరం సంజీవయ్య పవర్ స్టేషన్‌కి వారం రోజులకు సరిపోడా బొగ్గు నిల్వలు ఉన్నాయి. మరోవైపు బొగ్గు కొరత కారణంగా మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు ధరలు అమాంతం పెరిగాయి. కేవలం రూ.4లకు వచ్చే యూనిట్ విద్యుత్‌కు ఇప్పుడు దాదాపు రూ.6 నుంచి పీక్ అవర్స్‌లో రూ.20 వరకూ వెచ్చించాల్సి వస్తోందని ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ నాగులాపల్లి శ్రీకాంత్ చెపుతున్నారు. రాష్ట్రంలో రోజువారీ విద్యుత్ వినియోగం 195 మిలియన్ యూనిట్లు కాగా, వీటిలో ఏపీ జెన్‌కో ద్వారా 40 మిలియన్ యూనిట్లు, కేంద్ర ప్లాంట్ల నుంచి 35 మిలియన్ యూనిట్లు, జల విద్యుత్ కేంద్రాల నుంచి 25 మిలియన్ యూనిట్లు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల నుంచి 15 మిలియన్ యూనిట్లు సరఫరా అవుతోందని, మిగిలిన కరెంటు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ పాలసీ ప్రకారం గత రెండేళ్లుగా సౌర, పవన విద్యుత్‌ను ప్రోత్సహిస్తున్నామని, దీంతో బొగ్గు ఆధారిత ప్లాంట్లతో ఎటువంటి ఒప్పందాలు చేసుకోలేదన్నారు. ఫలితంగా రాష్ట్ర అవసరాలకు సరిపడా బొగ్గు సరఫరా లేక, మార్కెట్లలో అధిక రేట్లకు విద్యుత్ కొని అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని తెలిపారు. గృహ వినియోగదారులు పీక్ సమయంలో ఏసీ వాడకాన్ని తగ్గిస్తే 10 మిలియన్ యూనిట్లు ఆదా అవుతుందని, ప్రస్తుతం ఇంతకంటే మరోమార్గం లేదని తెలిపారు. విద్యుత్ సంస్థలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో దాదాపు రూ.34,340 కోట్లు ఆర్థిక సహాయం చేసినట్లు ఆయన వెల్లడించారు. విద్యుత్ సంస్థలు మనందరివని, వాటిని కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

BEST SOCIAL TEACHER


www.bestsocialteacher.com

FOR STUDENT’S XEROX PURPOSE

# కరెంట్ కష్టాలు

**విశాలాంధ్ర బ్యూరో- అమరావతి :**

గతంలో ఎన్నడూ లేనివిధంగా దేశవ్యాప్తంగా నెలకొన్న బొగ్గు కొరతతో రాష్ట్రాన్ని విద్యుత్ సంక్షోభం చుట్టుముడుతోంది. ఇప్పటికే కొన్ని ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోగా, ప్రస్తుతం ఉన్న బొగ్గు నిల్వలు మరో నాలుగు రోజుల్లో పూర్తిగా నిండుకోనున్నాయి. మరోపక్క విద్యుత్ వినియోగం రోజురోజుకు భారీగా పెరుగుతోంది. ఇప్పటికే దాదాపు 20 శాతం అదనంగా విద్యుత్ వినియోగం పెరగ్గా, రాష్ట్ర ప్రభుత్వానికి కొనుగోలు భారం తీవ్రమవుతోంది. ఈ సమస్యను ఎలా ఎదుర్కోవాలనే దానిపై రాష్ట్ర అధికార యంత్రాంగం మల్లగుల్లాలు పడుతోంది. పొంచిఉన్న విద్యుత్ సమస్యను ఆ శాఖాధికారులు ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన జగన్ సమస్య తీవ్రతను వివరిస్తూ ప్రధాని



మోదీకి లేఖ రాశారు. బొగ్గు కొరత సమస్యను తీర్చడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొనడంతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయమార్గాల కోసం అన్వేషిస్తున్నారు. ఎట్టిపరిస్థితుల్లో విద్యుత్‌కోత విధించకుండా అదనపు ధరకైనా విద్యుత్ కొనుగోలు చేసి సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ప్రయత్నాలు చేస్తోంది. పారిశ్రామిక, గృహ అవసరాల కోసం దేశంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో సింహభాగం థర్మల్ కేంద్రాల నుంచే వస్తోంది. ఎన్టీపీసీ, టాటా పవర్, టొరెంట్ పవర్ ఇలా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని చిన్నా పెద్దా అన్నీ కలిపి 135 థర్మల్ విద్యుత్ ప్లాంట్లు ఉండగా అవన్నీ ఇప్పుడు బొగ్గు కొరతను ఎదుర్కొంటున్నాయి. దేశవ్యాప్తంగా విద్యుదుత్పత్తి చేసే కేంద్రాల్లో బొగ్గు ఆధారిత ప్లాంట్ల వాటా 70 శాతంగా ఉంది. వీటిలో ఇప్పటికే 16 ప్లాంట్లలో బొగ్గు నిల్వలు అయిపోయి మూతపడ్డాయి. అంటే దాదాపు 16,880 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. 30 ప్లాంట్లలో నిల్వలు

- ముంచుకొస్తున్న విద్యుత్ సంక్షోభం
- నిండుకున్న బొగ్గు నిల్వలు
- గణనీయంగా పెరుగుతున్న వినియోగం
- అప్రమత్తమైన అధికార యంత్రాంగం
- ప్రధాని మోదీకి సీఎం జగన్ లేఖ
- దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి

కేవలం 24 గంటల వ్యవధిలో కరిగిపోనున్నాయి. దీంతో 37,345 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుంది. మరో 65 ప్లాంట్లకు సకాలంలో బొగ్గు సరఫరా జరగకపోతే వారం రోజుల్లో మూసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నాయని, ఇవన్నీ మూతపడితే దేశవ్యాప్తంగా 1,36,159 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

రాష్ట్రంలో పరిస్థితి చూస్తే ఒకసారి థర్మల్ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి మొదలుపెడితే కనీసం వారం రోజులైనా ఆపకుండా నడపాల్సి ఉంటుంది. అటువంటిది ఏపీలోని థర్మల్ కేంద్రాల్లో అందుకు తగినట్టు నిల్వల్లేవని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ బోర్డు వెల్లడించింది. రాష్ట్రంలో ప్రధాన థర్మల్ కేంద్రాలైన డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్‌టీటీపీఎస్), రాయలసీమ

- మిగతా 2 లో

## కరెంట్ కష్టాలు

(మొదటిపేజీ తరువాయి)

థర్మల్ పవర్ ప్లాంట్ (ఆర్‌టీపీపీ), శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ (ఎస్‌డీఎస్‌టిపీఎస్-కృష్ణపట్నం) మొత్తం 5,010 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. వీటిలో విజయవాడ ఎన్‌టీటీపీఎస్‌కు రోజుకి 24,600 టన్నుల బొగ్గు కావాలి. ప్రస్తుతం ఇక్కడ 13,600 టన్నులే నిల్వ ఉంది. ఆర్‌టీపీపీకి 4 రోజులకు సరిపడా బొగ్గు మాత్రమే ఉంది. దామోదరం సంజీవయ్య పవర్ స్టేషన్‌కి వారం రోజులకు సరిపోడా బొగ్గు నిల్వలు ఉన్నాయి. మరోవైపు బొగ్గు కొరత కారణంగా మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు ధరలు అమాంతం పెరిగాయి. కేవలం రూ.4లకు వచ్చే యూనిట్ విద్యుత్‌కు ఇప్పుడు దాదాపు రూ.6 నుంచి పీక్ అవర్స్‌లో రూ.20 వరకూ వెచ్చించాల్సి వస్తోందని ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ నాగులాపల్లి శ్రీకాంత్ చెపుతున్నారు. రాష్ట్రంలో రోజువారీ విద్యుత్ వినియోగం 195 మిలియన్ యూనిట్లు కాగా, వీటిలో ఏపీ జెన్‌కో ద్వారా 40 మిలియన్ యూనిట్లు, కేంద్ర ప్లాంట్ల నుంచి 35 మిలియన్ యూనిట్లు, జల విద్యుత్ కేంద్రాల నుంచి 25 మిలియన్ యూనిట్లు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల నుంచి 15 మిలియన్ యూనిట్లు సరఫరా అవుతోందని, మిగిలిన కరెంటు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ పాలసీ ప్రకారం గత రెండేళ్లుగా సౌర, పవన విద్యుత్‌ను ప్రోత్సహిస్తున్నామని, దీంతో బొగ్గు ఆధారిత ప్లాంట్లతో ఎటువంటి ఒప్పందాలు చేసుకోలేదన్నారు. ఫలితంగా రాష్ట్ర అవసరాలకు సరిపడా బొగ్గు సరఫరా లేక, మార్కెట్లలో అధిక రేట్లకు విద్యుత్ కొని అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని తెలిపారు. గృహ వినియోగదారులు పీక్ సమయంలో ఏసీ వాడకాన్ని తగ్గిస్తే 10 మిలియన్ యూనిట్లు ఆదా అవుతుందని, ప్రస్తుతం ఇంతకంటే మరోమార్గం లేదని తెలిపారు. విద్యుత్ సంస్థలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో దాదాపు రూ.34,340 కోట్లు ఆర్థిక సహాయం చేసినట్లు ఆయన వెల్లడించారు. విద్యుత్ సంస్థలు మనందరివని, వాటిని కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

www.bestsocialteacher.com

# Analysis of the News Item/వార్తా విశ్లేషణ

పై 'కరెంటు కష్టాలు అనే వార్తా శీర్షికను విశాలాంధ్ర దినపత్రికలో అక్టోబరు 10, 2021న వచ్చిన వార్తా కథనం చదివాను. ఆంధ్ర ప్రదేశ్ తో పాటు దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన కార్యదర్శి ఎన్. శ్రీకాంత్ గారి ప్రకటన నన్ను ఆలోచింపచేసింది.

పై వార్తను అనుసరించి మన ప్రభుత్వాలు అత్యధికంగా బొగ్గును మండించి విద్యుదుత్పాదన చేసే థర్మల్ విద్యుత్ పైనే ఎక్కువగా ఆధారపడినట్లు తెలుస్తోంది. దీని వలన ఖర్చు ఎక్కువ కావడమే కాకుండా పర్యావరణానికి ఎంతో హాని కలుగుతోంది. భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు ప్రత్యామ్నాయ, పునరుజ్జీవ ఇంధన వనరులవైపుకు మళ్ళవు అనే ప్రశ్న నాకు కలిగింది. అవి పర్యావరణ హితమైనవి మరియూ నిరంతరతం లభించేవి కూడా. సౌర విద్యుత్, పవన విద్యుత్, జల విద్యుత్, సముద్ర తరంగ విద్యుత్, బయోమాస్ ద్వారా విద్యుత్ ఉత్పతి వంటి మార్గాలకు మళ్ళితే పర్యావరణానికి కూడా మేలు చేసినవారం అవుతాము. ఈ విషయమై ప్రభుత్వాలు ప్రజలను చైతన్యపరచాలి. సబ్సిడీలపై సౌరవిద్యుత్ పరికరాలను అందించాలి. ప్రతీ ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని వారి అవసరాలకు తగిన విద్యుత్ వారే ఉత్పత్తి చేసుకునేలా చైతన్య పరచాలి. ప్రభుత్వం సరఫరాచేసే విద్యుత్ పై ఆధారపడే అవసరాన్ని తగ్గించాలి. భారతదేశం ద్వీపకల్పంగా విశాలమైన సముద్ర తీరం కలిగి ఉంది. ఉష్ణమండలంలో ఉంది. కనుక తరంగ విద్యుత్, సౌర విద్యుత్, పవన విద్యుత్ కు అనేక అవకాశాలు ఉన్నాయి. ప్రపంచంలో అనేక దేశాలు విద్యుదుత్పత్తికి సాంప్రదాయక ఇంధనవనరులపై ఆధారపడటం మానివేయాలని నిర్ణయించుకుని ఆదిశగా అడుగులు వేస్తున్నాయి. స్వీడన్, కోస్టారికా, స్కాట్లాండ్, డెన్మార్క్, చైనా మరియూ అమెరికా దేశాలు పర్యావరణ హితమైన విద్యుదుత్పత్తికి ప్రాధ్యాన్యత ఇస్తున్నాయి. ఆ దిశగా మనం కూడా మారాలి.

కానీ ప్రస్తుతం మనదేశంలో నెలకొన్న పరిస్థితులలో ప్రభుత్వ సూచనలను మనం అందరం పాటిస్తూ.. ఇంధన పొదుపును, విద్యుత్ ఆదాను అలవరచుకోవాలి. పీక్ అవర్స్ లో గృహ వినియోగాన్ని, అత్యధిక విద్యుత్ వినియోగించే ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగాన్ని పరిమితం చేయాలి. మనందరం ప్రభుత్వానికి సహకరించి ఈ విపత్కర పరిస్థితిలో మన తోడ్పాటును అందిద్దాం.

**పర్యావరణ హితమైన ఇంధనమే పరిశుభ్రమైన ఇంధనం.**

**విద్యుత్ ను, ఇంధన వనరులను ఆదా చేద్దాం భవిష్యత్తును భద్రం చేసుకుందాం.**

www.bestsocialteacher.com





# SWAMI VIVEKANANDA QUOTES FOR THE YOUTH

*Be a Hero. Always say, 'I have no fear'.*
*Take risks in your life. If you win, you can lead. If you lose, you can guide!*
*Believe in yourself and the world will be at your feet.*
*Talk to yourself once in a day. otherwise you may miss meeting an excellent person in this world.*
*True guidance is like a small torch in a dark forest, it doesn't show everything once. But gives enough light for the next step to be safe.*
*Never be weak, you must be strong; You have infinite strength within you.*
*You are the creator of your own destiny.*
*See for the highest, aim at the highest and you shall reach the highest.*
*The power of concentration is the only key to the treasure-house of knowledge.*
*Like fire in a piece of flint, knowledge exists in the mind. Suggestion is the friction which brings it out.*
*You have to grow from the inside out. None can teach you, none can make you spiritual. There is no other teacher but your own soul.*
*A brave, frank, clean-hearted, courageous and aspiring youth is the only foundation on which the future nation can be built.*
*Youth is the best time. The way in which you utilize this period will decide the nature of coming years that lie ahead of you.*
*Great work requires great and persistent effort for a long time. Character has to be established through a thousand stumbles.*
*Arise, awake and stop not until the goal is reached.*
*The world is the great gymnasium where we come to make ourselves strong.*
*Your aim is yours, so don't change it for others.*
*All power is within you: You can do anything and everything.*
*You cannot believe in God until you believe in yourself.*
*The greatest sin is to think yourself weak.*
*Strength is life, Weakness is Death.*

www.bestsocialteacher.com

# VISIT BEST SOCIAL TEACHER WEBSITE DEDICATED FOR EXCELLENCE IN SOCIAL STUDIES



**Click on** this underlined weblink క్రింద గీత గీయబడిన వెబ్ లింక్ పై

**క్లిక్** చేయండి. మీకు నచ్చిన pdf డౌన్లోడ్ చేసుకోండి.

www.bestsocialteacher.com

డైలీ టెస్ట్ ల కోసం TM/EM link

https://www.bestsocialteacher.com/daily-test-for-x-class

డైలీ టెస్ట్ ల సమాధానాల కోసం TM/EM

https://www.bestsocialteacher.com/key-for-daily-tests

పదవ తరగతి పరీక్షా పత్రాల బ్లూ ప్రింట్ కోసం, వివరణ వీడియో కోసం TM/EM

https://www.bestsocialteacher.com/ssc-new-blue-print-social-studies-a

పదవ తరగతి సోషల్ స్టడీస్ మెటీరియల్స్ కోసం TM/EM

https://www.bestsocialteacher.com/materials-of-all-classes

చాప్టర్ల వారీగా ఇంపార్టెంట్ ప్రశ్నల కోసం TM/EM

https://www.bestsocialteacher.com/chapter-wise-imp-questions-10-th-cl

మ్యాపింగ్ స్కిల్స్ కోసం TM/EM vedios

https://www.bestsocialteacher.com/mapping-skills

సోషల్ బిట్ బ్యాంకుల కోసం TM/EM

https://www.bestsocialteacher.com/bit-banks

సమాచార నైపుణ్యాల కోసం TM/EM

https://www.bestsocialteacher.com/information-skills

సోషల్ స్టడీస్ లో విద్యార్థులకు వచ్చే సందేశాల కోసం

https://www.bestsocialteacher.com/doubts-in-social-studies

సప్తగిరి చానల్ సాంఘిక శాస్త్ర విద్యామృతం వీడియోల కోసం

https://www.bestsocialteacher.com/saptagiri-vidyamrutham-social-studi

www.bestsocialteacher.com

# All the best for your exams

This Whatsapp group is for Social Studies teachers only

# BEST SOCIAL TEACHER WHATSAPP GROUP

## బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూపు నియమాలు

- పాఠశాల సమయంలో బెస్ట్ సోషల్ టీచర్ గ్రూపులో పోస్టులు చేయరాదు.
- గ్రూపులో వ్యక్తిగత చాటింగ్ చేయరాదు. అసంబద్ధ స్టిక్కర్లు పంపరాదు.
(మీరు వ్యక్తిగత సెలవులో ఉన్నప్పటికీ పాఠశాల పనివేళలలో గ్రూపులో పోస్టింగ్స్ చేయరాదు)
- మన గ్రూపు సాంఘిక శాస్త్ర విషయచర్చకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులతో మాత్రమే ఏర్పరచబడినది. ఇతర సబ్జక్టులవారిని చేర్చమని కోరరాదు. చేర్చరాదు.
- గ్రూపులో చేరదలచుకున్నవారు అడ్మిన్ వాట్సాప్ నెంబరుకు మాత్రమే తమ వివరములను (పేరు, పనిచేసే పాఠశాల, మండలం, జిల్లా) వాట్సాప్ సందేశం రూపంలో పంపవలెను. గ్రూపులో యాడింగ్ రిక్వెస్టు పంపరాదు. ఉపాధ్యాయినిలను వారి వ్యక్తిగత సమ్మతి లేకుండా గ్రూపులో చేర్చలేము.

www.bestsocialteacher.com

- అడ్మిన్ నెంబరు 9492146689 ను మీ ఫోన్ కాంటాక్ట్ లలో సేవ్ చేసుకొనవలెను. (ముఖ్యమైన సందేశములు మీకు వ్యక్తిగతంగా పంపే నిమిత్తం.)
- గ్రూపు సభ్యులందరూ తాము సబ్జక్టులో తయారు చేసిన లేదా సేకరించిన అంశములను గ్రూపు సభ్యులతో పంచుకోవాలి. కేవలం స్వీకర్తలుగా ఉండరాదు.
- గుడ్మార్నింగ్, పండుగ శుభాకాంక్షలు, వ్యక్తిగత ఫోటోలు వంటివి గ్రూపులో పంపరాదు.
- వ్యక్తిగత దూషణలకు దిగరాదు. వ్యర్థ వాదనలు చేయరాదు.
- మీవంతుగా సబ్జెక్టు పరంగా మీ పాఠశాలలో చేసిన ఏ విషయమునైననూ పంచవచ్చు.
- సబ్జెక్టు విషయములు తప్ప ఇతర విషయములు ఏవీ పోస్టు చేయరాదు.
- యూనియన్ మెసేజ్లు, అడ్వర్టైజ్ మెంట్లు, మూఢనమ్మకాలు గ్రూపులో పంచరాదు.
- సబ్జెక్టు సందేహములు మాత్రమే పోస్టు చేయవలెను. సబ్జక్టులో సందేహములను నిష్ణాతులైన సభ్యులెవరైనా నివృత్తి చేయవచ్చు. కేవలం అడ్మిన్ మాత్రమే స్పందించాల్సిన పనిలేదు.
- వివిధ మతాలు, కులాలు, రాజకీయ పార్టీలను కించపరిచేలా మరియు ప్రభుత్వ విధానాలను, నాయకులను విమర్శిస్తూ సందేశాలు, వ్యాఖ్యలు చేయరాదు. ఇతరులు పంపే ఫార్వార్డింగ్ మెసేజ్లు సరైనవో కావో తెలియకుండా మన గ్రూపులో ఫార్వార్డ్ చేయరాదు.
- సబ్జెక్టుకు సంబందించి మీరు గ్రూపులో షేర్ చేసే ప్రతీ ఫోటోకు, వీడియోకు వివరణ చేర్చవలెను.
- గ్రూపు నియమాలు పాటించని వారిని వెంటనే తొలగించుట జరుగును. దీనిపై అడ్మిన్ దే తుది నిర్ణయం. మీరు వాట్సాప్ నెంబరు మార్చుకున్నప్పుడు, గ్రూపును విడిచేటప్పుడు అడ్మిన్ కు తెలియపరచవలెను. లేనట్లయితే మరలా చేర్చే అవకాశాన్ని కోల్పోతారు. పదవీ విరమణ పొందే వారు అడ్మిన్ కు తెలియపరిచి వైదొలగాలి. మరలా చేర్చకుండా ఉండేందుకు.

www.bestsocialteacher.com

**FOR LATEST UPDATES IN SOCIAL STUDIES JOIN IN**

**BEST SOCIAL TEACHER**

**WHATSAPP GROUP**

TO JOIN IN GROUP SEND YOUR DETAILS TO

**GROUP ADMIN**

**KSV KRISHNA REDDY, GHM,**

**ZPHS, GANTI, EAST GODAVARI**

**ADMIN NO. 9492146689.**

సాంఘిక శాస్త్రం సమున్నతం



This Whatsapp group is for Social Studies teachers only




BEST SOCIAL TEACHER

For Copies Contact:

9492146689, 9704334519

www.bestsocialteacher.com



BEST SOCIAL TEACHER

For Copies Contact:
9492146689, 9704334519